# అలరించిన 'బాలగోకులం'









**షేక్‌పేట, న్యూస్‌టుడే:** 37 గేటెడ్ కమ్యూనిటీలకు చెందిన 1000 మంది చిన్నారులు ఒకే చోట చేరి.. ఏకకాలంలో భగవద్గీత శ్లోకాలను పఠించారు. షేక్‌పేట జి.నారాయణమ్మ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ఆదివారం బాలగోకులం భారత్ నగర శాఖ వార్షికోత్సవాలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా భగవద్గీత 15వ అధ్యాయంలో 23శ్లోకాలను రాగయుక్తంగా ఆలపించారు. పిల్లల మధ్య రామాయణ, మహాభారతంపై క్విజ్, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు.

## సంప్రదాయాలపై అవగాహన కల్పించాలి

బాల్యం నుంచే భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించాల్సిన అవసరముందని పుష్పగిరి పీఠాధిపతి విద్యానృసింహభారతి స్వామి పేర్కొన్నారు. వేదాల తర్వాత అపార జ్ఞాన సంపదగా నిలుస్తున్న భగవద్గీతలోని 23 శ్లోకాలను చిన్నారులు ఆలపించడం అభినందనీయమని చెప్పారు. ట్రిపుల్ ఐటీ ప్రొఫెసర్ ప్రదీప్‌కుమార్ ప్రసంగిస్తూ తల్లిదండ్రులు పిల్లలు కోరినవి ఇప్పించి మమతను చాటడంతోనే సరిపెట్టుకోకుండా వాత్సల్యాన్నీ, ప్రేమను పంచాలని చెప్పారు. కార్యక్రమంలో గ్రీన్ గోల్డ్ యానిమేషన్ సంస్థ ఎండీ రాజీవ్ చిల్కా పాల్గొన్నారు.